

'గ్యాస్'కు అదనంగా చెల్లించొద్దు : జెసి

కడప : గ్యాస్ సిలిండర్‌పై వినియోగదారుల బిల్లులో ఉన్న మొత్తం కంటే అదనంగా చెల్లించాల్సిన అవసరం లేదని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ తెలిపారు. కొందరు గ్యాస్ డెలివరీ బాయ్‌లు, గ్యాస్ ఏజెన్సీ యజమానులు తమ గోదాము నుంచి డెలివరీ పాయింట్ దూరంగా ఉన్నందున ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు చెల్లించాలని వినియోగదారుల వద్ద అదనంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని కంపెనీల ఎల్‌పిజి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్‌కు అధిక ధరలు వసూలు చేయవద్దని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎవరైనా డెలివరీ బాయ్స్ గ్యాస్ సిలిండర్ పై నిర్దేశించిన తన కంటే వినియోగదారుల నుండి అదనంగా వసూలు చేస్తే విని యోదారుడు వెంటనే జిల్లా సరఫరా అధికారి లేదా సంబంధిత సేల్స్ ఆఫీసర్ లేదా సంబంధిత ఆయిల్ కంపెనీకి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1967/18002333555కు ఫిర్యాదు చేయవచ్చున్నారు. సిలిండర్‌లోని గ్యాస్ బరువుపై అనుమానం ఉంటే డెలి వరీ బాయ్ వద్ద తూకం సరిచూచుకునే హక్కు వినియోగదారులకు ఉందని తెలిపారు.

నిబంధనలు పక్కాగా అమలు చేయాలి

- కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

ప్రజాశక్తి - కడప

రానున్న సాధారణ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధలను పక్కాగా అమలు చేయలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఎంసిసి టాస్క్ ఫోర్స్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో త్వరలో జరగనున్న సాధారణ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతలో భాగంగా ఎంసిసి అమలుపై టాస్క్ ఫోర్స్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్‌తోపాటు జెసి గణేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జిల్లాలో జరిగిన ఎన్నికల విజయవంతానికి ఏ విధంగా కృషి చేశారో అదే స్ఫూర్తితో ప్రస్తుతం జరిగే ఎన్నికలను కూడా పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. నిర్దేశించిన తేదీల్లో ఎన్నికల నిర్వహణపై పోలింగ్ అధికారులకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఎన్నికల విధుల్లో భాగంగా. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ విధులను టాస్క్ ఫోర్స్ అధికారులు పక్కాగా అమలు చేయాలన్నారు. 324 ఆర్టికల్ (కాంప్లిట్ కంట్రోల్ సూపర్విజన్) ప్రకారం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి)ను అమలు చేస్తున్నామని తెలిపారు. ఐపిసి సెక్షన్ 123 ద్వారా ఓటర్లను మభ్య పెట్టే ఎలాంటి చర్యలనైనా ఎంసిసి నిబంధనల ఉల్లంఘన కింద పరిగణించాల్సి ఉంటుందన్నారు. డబ్బులు పంచినా, తీసుకున్నా నేరం కింద కేసు చేయవచ్చున్నారు. అలాగే లిక్కర్, చీరలు, ఇతర కానుకల పంపిణీ జరగకుండా చూడాలన్నారు. పార్టీలకు సంబంధించిన లోగోలు, జెండాలు, బ్యానర్లు అనుమతి లేకుండా ప్రదర్శించడానికి వీలులేదన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రచార సమయం, పబ్లిసిటీ లౌడ్ స్పీకర్లకు అనుమతులునివ్వాల్సి ఉంటుందన్నారు. ఎక్కడా కూడా రాజకీయ ప్రభావాన్ని చూపే వ్యక్తుల విగ్రహాలు బహిర్గతం కాకుండా.. మూసివేయాలన్నారు. ఫ్లెక్షి ప్రింటర్స్ వివరాలు లేకుండా ప్రచార బ్యానర్లు ముద్రిస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. సీజర్ మేనేజ్మెంట్ పై అవగాహన పెంచుకుని ఎన్నికల నిర్వహణ నియమావళిని పక్కాగా పాటించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధుల ఫొటోలను తొలగించాలని, రాజకీయ నేతల విగ్రహాలను కప్పి ఉంచాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగానే.. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ప్రభుత్వ అధికారులందరూ ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని ఆదేశించారు. ముఖ్యంగా రిలీజియస్ (ఆలయాలు, మజీద్‌లు, చర్చీలు) ప్రాంతాల్లో ఎలాంటి రాజకీయ సమావేశాలకు తావివ్వకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక సూచనల మేరకు ఎన్నికల మోడల్ కోడ్ నియమావళిని తూచా తప్పక అందరూ పాటిస్తూనే, మున్సిపాలిటీల్లో, మండలాల్లో ప్రజలకు తాగునీరు, పారిశుధ్య నిర్వహణలో ఏ మాత్రం కొరత రాకూడదని హెచ్చరించారు. ఫ్లెక్సీ ప్రింటర్స్, లోకల్ మీడియా పర్సన్స్‌తో, స్థానిక పొలిటికల్ పర్సన్స్‌లతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు, నిబంధనలపై తెలియజేయాలన్నారు. అంతకుముందు కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, టాస్క్ ఫోర్స్ అధికారులకు ఎంసిసి నిబంధనలు, విధివిధానాలపై క్షుణ్ణంగా వివరించారు. సమావేశంలో జడ్‌పిటి సిఇఒసుధాకర్ రెడ్డి, ఎంసిసి నోడల్ అధికారి నందన్, జిల్లా మాస్టర్ ట్రైనర్ మెప్మా పిడి సురేష్‌రెడ్డి, ఎంసిసి టాస్క్ ఫోర్స్ అధికారులైన మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు హాజరయ్యారు.


ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అధికారులు సర్వసిద్ధం చేశారు. ఈనెల ఒకటి నుంచి పరీక్షలు ప్రారంభమై 20న ముగుస్తాయి. 152 కళాశాలల నుంచి మొదటి సంవత్సరం విద్యార్థులు 16,177 మంది హాజరు కానున్నారు. ద్వితీయ సంవత్సరానికి విద్యార్థులు 13,765 మంది హాజరు కానున్నారు. వీరి కోసం 69 సెంటర్లు ఏర్పాటు చేశారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందకు 1,095 సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. 1,205 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. 3 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ సెంటర్లకు తిరుగుతూ పరీక్షల తీరును పర్యవేక్షిస్తారు. ఇందులో డిప్యూటీ తహశీలార్లు, ఆర్ఎస్ఎఫ్, ఎస్ఐ లేక ఎఎస్ఐ స్థానికంగా జూనియర్ లెక్చరర్ ఉంటారు. ఇద్దరు సిటింగ్ స్క్వాడ్ సెంటర్లలో ఉంటారు. వీరితో పాటు డివిఐ, ఆర్ఐఒ, డిఇసి వాహనాల్లో తిరుగుతూ రోజుకు 20,25 సెంటర్లను తనిఖీ చేస్తారు. ప్రతి సెంటర్లలో ఒక ఎఎన్ఒను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి సెంటర్‌లో విద్యార్థులకు బల్లలు, తారునీరు, విద్యుత్, ఫ్యాన్ సౌకర్యం ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటలకు వరకు ఉంటాయి.

మొదటి సంవత్సరం పరీక్షలు.. మార్చి 1, 2 తేదీల్లో లాంగ్‌వేజ్, 4న ఇంగ్లీష్, 6న 1ఎ-లెక్కలు, బాటని, సివిక్స్. 9న 1-బి లెక్కలు, జువాలజి, హిస్టరీ. 12న ఫిజిక్స్, ఎకనామిక్స్. 14న కెమిస్ట్రి, కామర్స్, సోషియాలజీ, ఫైన్‌ఆర్ట్స్ మ్యూజిక్, 16న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జికోర్స్ లెక్కలు (బైపిసి విద్యార్థులకు). 19న మోడ్రన్ లాంగ్వేజ్, జాగ్రఫీ పరీక్షలు ఉంటాయి. **ద్వితీయ సంవత్సరం పరీక్షలు** 2న 2 లాంగ్‌వేజ్, 5న ఇంగ్లీష్, 7న 2-ఎ లెక్కలు, బాటని, సివిక్స్, 11న లెక్కలు 2-బి, జువాలజి, హిస్టరీ, 13న ఫిజిక్స్, ఎకనామిక్స్. 15న కెమిస్ట్రీ, కామర్స్, సోషియాలజీ, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్. 18న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జికోర్సు లెక్కలు-2 (బైపిసి విద్యార్థులకు). 20న మోడ్రన్ లాంగ్వేజ్, జాగ్రఫీ పరీక్షలు నిర్వహించనున్నారు.



పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్ఐఒ వెంకటసుబ్బయ్య

సుందర నగరమే ధ్యేయం : డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వ సహకారంతో నగరాన్ని అత్యంత శుభ్రంగా, సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడమే ధ్యేయమని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. గురువారం నగరంలోని 11వ డివిజన్‌లోని వై. జంక్షన్, అంబేద్కర్ భవన్ వద్ద, ఆర్టీసీ బస్టాండ్ రోడ్డులోని జాకీ షోరూం ప్రాంతాల్లో కార్పోరేషన్ జనరల్ ఫండ్ ద్వారా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా 11వ డివిజన్ కార్పొరేటర్, ఇన్‌ఛార్జిలు భాస్కర్, వర్మలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జిల్లాలో కుంటుపడిన అభివృద్ధి పనులన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హయాంలో పునరుద్ధరణకు నోచుకుంటున్నాయన్నారు. ఆయన పాలనలో జిల్లాతో పాటు కడప నగరం మరింత అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. ప్రత్యేకించి నగరాన్ని సుందర నగరంగా, పరిశుభ్రంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా 11వ డివిజన్ లో అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లు, ప్రధాన రోడ్లు, పార్కుల అభివృద్ధి తో పాటు అన్ని డివిజన్లలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, మైనార్టీ నాయకులు, స్థానిక వైసీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న పిఒ ప్రభాకర్‌రెడ్డి

పట్టుదలతోనే ఉన్నత శిఖరాలు :పిఒ

ప్రజాశక్తి-కడప సిటీ

కృషి, పట్టుదల, తపనలతోనే ఉన్నత శిఖరాలను చేరుకుంటామని సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నార. గురువారం రాజుపాలెం మండలంలోని వెల్లాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ చదివే విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కృషి, తపన,పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు, సంస్కారం, లోకజ్ఞానం అవసరమని చెప్పారు. ఆటలు ,పాటలు మాటలలో మంచి నైపుణ్యం పొందాలన్నారు నేటి ఓటమిని రేపటి విజయానికి నాందిగా భావించి విజయం కోసం ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు కార్యక్రమంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి క్రిస్టోఫర్, ప్రధానోపాధ్యాయురాలు ,ఉపాధ్యాయులు, కంప్యూటర్ ఆపరేటర్ సుదర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకులు పరిశీలన

కడప అర్బన్ : నగరంలో సబ్‌జైల్, ఎస్‌సి హాస్టల్, ప్రకాష్ నగర్, స్కావెంబర్స్ కాలనీ, మాసాపేట ట్యాంక్, పాత కడప ట్యాంకులను నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ అధికారులతో కలిసి పరిశీలించారు. సమర్ధవంతంగా నీటి సరఫరా చేయాలని సూచించారు.

ఆర్‌టిసి అధికారికి ప్రశంసాపత్రం

కడప అర్బన్ : ఎపి ఎస్‌ఆర్‌టిసి కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా జిల్లా ప్రజా రవాణా అధికారి గోపాల్‌రెడ్డికి ఎమ్‌డి అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. ఆయనతో పాటు ప్రొద్దుటూరు డిపో మేనేజన్ మల్లికార్జునరెడ్డికి ప్రశంసా పత్రం అందించారు.

ఉపాధ్యాయులు రోల్ మోడల్‌గా ఉండాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయులు విద్యార్థులకు రోల్ మోడల్‌గా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్‌చంద్ అన్నారు. గురువారం పాతకడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఎస్.రహమతుల్లా ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వినూత్న విధానాలతో బోధించాలని చెప్పారు. రహమతుల్లా వ్యక్తిత్వం అందరికీ ఆదర్శం కావాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు జి.విశ్వభారతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు చక్కగా బోధిస్తున్నారని కితాబిచ్చారు. విరమణ చేస్తున్న రహమతుల్లాను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఇఒ ఇర్షాద్ అహమ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న కమిషనర్



ఆశ్రమ నిర్వాహకులతో మాట్లాడుతువన్న జడ్జి బాబా ఫక్రుద్దీన్

తల్లిదండ్రులను విస్మరిస్తే శిక్షార్హులు : జడ్జి

ప్రజాశక్తి - కడప

వృద్ధాప్యంలో తల్లిదండ్రులను విస్మరిస్తే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. గురువారం ఆయన నగరంలోని పరమాత్మ సేవా తపోవన ఆశ్రమాన్ని సందర్శించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులను పలకరించి వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పిల్లలు భారంగా భావించరాదని పేర్కొన్నారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007, ఎపి తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమ నియమావళి 2011ను వివరించారు. మరిన్ని సమాచారం, న్యాయ సేవల కోసం ప్రతి ఆర్‌డిఒ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. కార్యక్రమంలో శాంత, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, పి.మనోహర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు మలిశెట్టి వెంకట రమణ, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

మంచి వ్యక్తిత్వం జీవితాన్ని పరిమళింపజేస్తుంది

కడప : మంచి వ్యక్తిత్వం, విధి నిర్వహణలో మచ్చలేని సేవలు ఒక ఉద్యోగి జీవితాన్ని అభినందన కుసుమాలతో పరిమళింపజేస్తాయని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ విసి హాలులో కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్ (తహశీల్దార్)గా విధులు నిర్వహిస్తూ విరమణ పొందిన గుంటి వెంకరమణకు జిల్లా రెవెన్యూ, పరిపాలన విభాగం అధికారులు నిర్వహించిన త్మీయ అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్‌తలోపాటు, జెసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజల జీవితంలోకి తొంగి చూసినపుడే వారి స్థితిగతులు, సాధక బాధలు అర్థం అవుతాయన్నారు. విధి నిర్వహణలో పారదర్శకంగా పని చేసినప్పుడే అధికారులకు అన్ని స్థాయిల నుంచి గుర్తింపు, ప్రశంసలు అందుతాయన్నారు. 39 ఏళ్ళ తన రెవెన్యూ సర్వీసులో వెంకట రమణ వివిధహోదాల్లో పని చేస కలెక్టరేట్ లో సూపరింటెండెంట్‌గా విరమణ పొందడం ఆయన బాధ్యతాయుతమైన సేవలను గుర్తు చేస్తుందన్నారు. ప్రశాంత శేష జీవనాన్ని కుటుంబ సభ్యులతో గడిపేందుకు ప్రధాన్యత నివ్వాలన్నారు. అనంతరం వెంకట రమణకు శాలువా, పూలమాలలతో సన్మానం చేశారు. ఒక్కో సెక్షన్ వారు ఒక్కో జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ గంగాధర్ గౌడ్, ఒఎస్‌డి రఘునాథ్, కలెక్టరేట్ పరిపాలనధికారి విజయ్‌కుమార్, అన్ని సెక్షన్ల సూపరింటెండెట్లు, సీనియర్ అసిస్టెంట్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



శివారెడ్డిని సన్మానిస్తున్న ప్రముఖులు

ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డికి సన్మానం

ప్రజాశక్తి -కడప అర్బన్

ఎపి ఎన్‌జిఒ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన కడప జిల్లా వాసి కె.వి.శివారెడ్డి నుంచి జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం విజయవాడలో ప్రస్తుత అధ్యక్షులు బండి శ్రీనివాస్ రావు విమరణ పొందారు. ఆయన స్థానంలో ఎన్నికైన శివారెడ్డిని, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయుడును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తిమ్మారెడ్డి, నిత్య పూజాయయ్య, బాలపులయ్య శ్రీనివాసులు, రాజగోపాలరెడ్డి, నరసింహారెడ్డి, కొండారెడ్డి, వెంకటరెడ్డి, శ్రేనివాసులు, నాగార్జున, వాసన్,చిన్నయ్య, శైలేశ్వర్ రెడ్డి, పద్మనాభం, రమణారెడ్డి, నాగిరెడ్డి,విమెన్ వింగ్ జ్యోతి, జయ లక్ష్మి,సుహా సిని, శాంతమ్మ, అన్ని తాలూకా అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై కేసు నమోదు

ముద్దనూరు : పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ సొమ్మును రూ. 8లక్షలు స్వాహా చేసిన ఉప్పలూరు పంచాయతీ కార్యదర్శి రెహమాన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు సిఐ దస్తగిరి తెలిపారు. ఎంపిడిఒ చంద్రమౌళీశ్వర్ ఫిర్యాదు మేరకు రెహమాన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.



ధర్నా చేస్తున్న హమాలీలు

ఎగుమతి కూలి రేట్లు పెంచాలి

- రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి.సుబ్బారెడ్డి డిమాండ్

ప్రజాశక్తి - కడప అర్బన్

బేవరేజ్ హమాలీలకు ఎగుమతి కూలి రేట్లు పెంచాలని హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఐఎంఎల్ గోడౌన్ ఎదుట హమాలీ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగుమతుల కూలి రేట్లు పెంచాలని ఈ నెల 4న విజయవాడలో ఎపి ఎస్ బిసి ఎల్‌ఎండి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎగుమతి కూలి రేట్ల ఒప్పందం 2024, అక్టోబర్ 31తో ముగిసిందని పేర్కొన్నారు. ఎపి ఎస్‌బిసిఎల్ యాజమాన్యం కొత్త మద్యం రవాణా ఒప్పంద దారులతో కూలి రేట్లు నిర్ణయించకుండా ఆలస్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా ఎగుమతి కూలి రేట్లు పెంచి హమాలీలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.రఘురామయ్య, నాయకులు రెడ్డి ప్రసాదు, ఎన్. సుబ్బారెడ్డి, పి. వెంకట రమణ, ఆర్. సుబ్బరాయుడు, కృష్ణయ్య, కొండారెడ్డి, మదన్, మన్మోహన్ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.



సహకార సొసైటీ బ్యాంకును ప్రారంభిస్తున్న డి.సి. ఆదిత్యరెడ్డి

సహకార సొసైటీ బ్యాంకు ప్రారంభం

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలోని వ్యవసాయ సహకార సొసైటీ బ్యాంకును ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి కుమారుడు, వైసిపి యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలసపాడు ప్రాంతంలో సహకార సొసైటీ బ్యాంకు ఉండటం ఎంతో ఆనందదాయకమని ఆయన తెలిపారు. ఖాతాదారులు పెట్టుబడికి క్రాప్ లోన్స్ అందుబాటులో ఉండే విధంగా దీనిని ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం ఈ సహకార సొసైటీ బ్యాంకుకు స్థలం ఇచ్చిన దాతలకు, తక్కువ కాలంలో అనుకున్న సమయంలో, కొత్తకోట సహకార నిర్మాణ పనులను పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి తమల్ని ఆహ్వానించిన, సింగిల్ విండో అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డిని, సిఇఒ నారాయణరెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం సిఇఒ మాట్లాడుతూ మండలానికి సుమారు రూ. 7 కోట్లు రైతులకు పెట్టుబడికి, రుణాల రూపంలో ఆర్థిక సాయం చేశామని చెప్పారు. తీసుకున్న రైతు సోదరులందరూ సకాలంలో చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎపి కబ్ చైర్మన్ మల్లెల లక్ష్మీదేవి, ఎంపిపి బోధనబోయిన నారాయణ, రాజుపాలెం సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి, వైసిపి మండల ఇన్‌ఛార్జి అంకన గురువి రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు సుదర్శన్, జెఎసి మండల కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు, సర్పంచులు ఎంపిటిసిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ న్యాయసాధన సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కడప

ప్రత్యేకహోదా - ఆంధ్రుల హక్కు అనే నినాదంతో తిరుపతిలోని తారకరామా స్టేడియంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించబోయే న్యాయ సాధన సభకు జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు, జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొన నున్నట్లు చెప్పారు.

వైసిపి దొంగలకు వ్యతిరేకంగా పోరాటం

ప్రజాశక్తి- కడప అర్బన్

వైసిపి దొంగలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించేందుకే టిడిపి, జనసేన పోరాడుతున్నాయని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. . తాడేపల్లిగూడెంలో జరిగిన టిడిపి, జనసేన సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి ఎంతో కీలకమని తెలిపారు. టిడిపి, జనసేన చేతులు కలిపిందని పేర్కొన్నారు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధికారం కోసం కాదు 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపామని తెలిపారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇదని పేర్కొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలని తెలిపారు. జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాసీమ బాబు

దాడి చేస్తే చూస్తూ కూర్చోవాలా? : వైసిపి

ప్రజాశక్తి - కడప

వైసిపి కార్పొరేటర్ కమల్ బాషా కుమారుడిపై కత్తితో దాడి చేస్తే చూస్తూ కూర్చోవాలా? అని టిటిడి బోర్డు సభ్యులు మాసీమ బాబు, వైసీపీ కార్పొరేటర్లు అన్నారు. గురువారం కడప జిల్లా వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో హంగామా చేసింది టిడిపి నేతలు కాదా అని ప్రశ్నించారు. ఈ గొడవను ఆసరాగా తీసుకొని టిడిపి నేతలు హిందూ, ముస్లింల మధ్య గొడవ పెట్టాలని చూస్తున్నారన్నారు. సోదర భావంతో కడప ప్రజలు కలసి మెలసి ఉంటారన్నారు. టిడిపి ఇన్‌ఛార్జి మాధవి, పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డికి క్షమాపణలు చెబుతున్నా అన్నారు. డిప్యూటీ సీఎం అంజాద్ బాష ప్రజల మనిషి.. అందరి వాడు అని చెప్పారు. దయచేసి కులాలు, మతాలు మధ్య గొడవలు పెట్టవద్దు అని ఈ సందర్భంగా వారు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.

దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి-కాశినాయన



మాట్లాడుతున్న విజయజ్యోతి

దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతో సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.డి .విజయ జ్యోతి పేర్కొన్నారు గురువారం ఆమె మండలంలో విలేకరులతో మాట్లాడుతూ మోడీ హయాంలో ప్రజా స్వామ్యం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు బిజెపి మైత్రి కోసం అరులు చాచటం శోచనీయమన్నారు. మోడీ ప్రభుత్వాన్ని మళ్లీ గద్దె ఎక్కిస్తే మళ్లీ ఐదు సంవత్సరాలు మనం కష్టపడాల్సి వస్తుందని వాపో యారు. కాంగ్రెస్ పార్టీ పేదల జీవితాలలో వెలుగు తీసుకురావాలన్నారు. ఇందిరమ్మ అభయం కింద ప్రతి పేద కుటుంబానికి రూ. 5 వేలు చొప్పున అందిస్తున్నారని చెప్పారు. పథకం అందరికీ అందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. రాష్ట్రానికే ప్రత్యేక హోదా కావాలంటే కాంగ్రెస్‌కే సాధ్యమ వుతుందని తెలిపారు.

సైన్స్ ఫెయిర్‌లో 'పీస్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

జాతీయ సైన్స్ ఫెయిర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప మౌలానా ఆజాద్ యూనివర్సిటీ నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పీస్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న సయ్యద్ ఫజియాకు పోస్టర్ ప్రజెంటేషన్ ఃలో మొదటి బహుమతి అందుకుంది. 8వ తరగతి చదువుతున్న డి.అఫిఫా, షేక్. నాజియా మోడల్ ప్రజెంటేషన్‌లో రెండవ బహుమతి అందుకున్నారు. విద్యార్థులకు బహుమతులు రావడం పట్ల స్కూల్ చైర్మన్ సయ్యద్ గౌస్ పీర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా ఆజాద్ యూనివర్సిటీకి 5 ప్రాజెక్టులు పంపించామని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలలో విద్యార్థులు తమ మేధో శక్తితో పాటు ప్రతిభాను కనబరిచే గొప్ప అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

ఉచిత కంటి పరీక్షలు అభినందనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్

అన్నమయ్య జిల్లా కలిచేర్ల గ్రామంలోని మౌలాకా పహాడ్ గంధ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా హాజరయ్యారు. అనంతరం పెద్ద దర్గా వారు ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప అమీన్ పీర్ దర్గా వారు పేద ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఉచిత కంటి పరీక్షల శిబిరానికి దాదాపు 600 మంది ప్రజలు హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. అరవింద కంటి ఆసుపత్రి యాజమాన్యం వారు ఉచిత మందులతో పాటు కంటి అద్దాలు ఇవ్వనుందని తెలిపారు. ఎవరికైనా కంటి ఆపరేషన్లు చేయాల్సిన పరిస్థితి వస్తే ఉచిత బస్సు ద్వారా తిరుపతి అరవింద కంటి ఆసుపత్రి తీసుకుని వెళ్లి ఆపరేషన్లు చేయించి తిరిగి ఇంటికి తీసుకు వస్తారని చెప్పారు. ప్రజలందరూ ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలో 2002-23లో నిర్వహించిన పనులకు సంబంధించి శుక్రవారం అధికారులు సామాజిక తనిఖీ చేపట్టారు. ఉపాధి పనుల జమా, ఖర్చులు, చెల్లింపుల వివరాలు తెలుసుకున్నారు. ముఖ్య అతిథిగా ఎపిడి నాగరత్నమ్మ హాజరయ్యారు. సిఆర్‌పి, డిఆర్‌పిలు తమ గ్రామాల్లో చేసిన పనులను నివేదిక రూపంలో ఎపిడి నివేదించారు. అనంతరం ఎపిఒ మాట్లాడుతూ మండలంలో 801పనులు కల్పించి రూ. 4.92 కోట్లను కూలీలకు అందజేశామన్నారు. సామాజిక తనిఖీలో నగదును రికవరి చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి, క్వాలిటీ కంట్రోల్, ఉపాధి సిబ్బంది, సోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు.


ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ఎస్‌విడిసి విద్యార్థికి యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంకు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు యోగి వేమన యూనివర్సిటీ స్థాయిలో వి.సుశీల్‌కుమార్ మొదటి ర్యాంకు సాధించారని కళాశాల కరస్పాండెంట్ అన్నుటేవములు హరినారాయణ తెలిపారు. డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాల్లో బిఎస్సీ బిజెడిసి విభాగంలో వి.సుశీల్‌కుమార్ 10.10 జిపిఎ సాధించి యూనివర్సిటీలో స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారన్నారు. రేహనా 9.79, షబానా 9.44, ఎం.సవ్య 9.20, ఎంపిసిఎస్ విభాగంలో ఎం.సురేష్ 9.06, బికాం విభాగంలో సి.సనా కౌసర్ 8.72, ధనశ్రీ 8.69. ఐదవ సెమిస్టర్ బీఎస్సీ బిజెడ్సి విభాగంలో వి.జె.సౌమ్య 9.68, వి.దీప్తి 9.20, ఎస్.అలియా 9.03, జి.శిరీష 9.00, ఎమ్మెస్సీఎస్ విభాగంలో ఎస్.యూనస్ 9.05, బీకాం విభాగంలో టివి గంగాభవాని 8.11, లిఖిత 8.07, బిబిఎ షమివుల్లా 8.28, ఎస్.అతుల్ 7.97 జిపిఎ సాధించారన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ మహమ్మద్ ముస్తఫా, వైస్ ప్రిన్సిపల్ శారద, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ రామ్మోహన్, శ్రీకాంత్ కుమార్‌రెడ్డి, హెచ్ఒడిలు అభినందించారు.

నగర పంచాయతీ అభివృద్ధికి కృషి

- మున్సిపల్ ఆర్‌ఒ గంగిరెడ్డి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల నగర పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని, ఇంటి, నీటి పన్ను బకాయిలను చెల్లించాలని మున్సిపల్ ఆర్‌ఒ గంగిరెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికిగాను రెండు కోట్ల 46 లక్షలు రూపాయలు ఇంటి, నీటి పన్నులు రూపంలో నగర పంచాయతీకి జమ కావలసి ఉందన్నారు. కోటి 44 లక్షలు మేర జమ అయిందన్నారు. మిగిలిన కోటి రెండు లక్షల బకాయిలు చెల్లించాలన్నారు. మార్చి 31 లోపు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా జమ చేయవచ్చునని ఆయన తెలిపారు. సకాలంలో పన్నులు చెల్లించి నగర పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను కోరారు.


అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు, లబ్ధిదారులు

అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)/ప్రొద్దుటూరు

అమృత్‌నగర్‌లో కనీస వసతులు కల్పించాలని 35 రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులు ధర్నా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం తహశీల్దార్ కార్యాలయం నుండి పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ అధికార పార్టీలో ఉన్న నాయకులు మరోసారి గెలవాలంటే వారి ప్రయత్నాలు వారు చేస్తుంటే.. ప్రతిపక్ష పార్టీలు పేదల పక్షాన పోరాటాలు చేయాల్సింది పోయి 2024 ఎన్నికల్లో గెలవాలని తాపత్రయపడుతున్నారన్నారు. లబ్ధిదారులందరూ 41 వార్డుల్లో ప్రతి వార్డు నుంచి పది నుంచి 20 మందిలోపు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్లు వేస్తామని బాధితులు తెలిపారన్నారు. హరి, మధు, వెంకటేష్, నరసింహారెడ్డి, శంకర్‌రావు, హసీనా, నరసింహ, గోవిందమ్మ, శంషాద్, షకీలా, పుష్పలత, సరస్వతి, సుబ్బమ్మ, జయమ్మ, స్వారీ, చెన్నారెడ్డి, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి : భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు నియోజకవర్గంలోని కొన్ని మండలాల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని, దాన్ని పరిష్కరించాలని టిడిపి జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభానికి ముందే జమ్మలమడుగు నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందన్నారు. ముఖ్యంగా మైలవరం, పెద్దముడియం మండలాల్లో నీటి సమస్య ఉందన్నారు. మైలవరం నుంచి రక్షిత నీటి పథకం ద్వారా 24 గ్రామాలకు నీరు అందించాల్సి ఉందని.. కేవలం 10 గ్రామాలకు మాత్రమే నీరు అందిస్తున్నారన్నారు. గ్రామాల్లో పాడైన చేతిపంపులు, లీకేజీలను మరమ్మతులు లేక బాగు చేయాలన్నారు. చాలా గ్రామాల్లో పశువులకు కూడా నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాయన్నారు. సమావేశంలో బూసిరెడ్డి, వెంకటేష్, శ్రీనివాసులురెడ్డి, సుబ్బరాజా, శంకర్, గంగరాజు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పి.వెంకటాపురం గ్రామంలో గురువారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు టిడిపి ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి సతీమణి జ్యోతి, తల్లి సరస్వతమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరిని కలుస్తూ టిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గోపాల్ యాదవ్, వీరారెడ్డి, నాగిరెడ్డి, దస్తగిరిరెడ్డి, నాగరాజు, నాగేంద్ర, మల్లారెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డి, సత్యం, రాజగోపాల్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు జగదీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఆరుగురిపై క్రిమినల్ కేసు నమోదు

ప్రజాశక్తి - ముద్దనూరు

నకిలీ పత్రాలతో భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆరుగురిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు గురువారం సిఐ దస్తగిరి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిన్నదుద్యాల గ్రామానికి చెందిన ప్రభావతికి 4.54 ఎకరాలు భూమి ఉంది. బోరెడ్డి ప్రభావతి భూమిని కాజేసేందుకు అదే గ్రామానికి చెందిన సానం సావిత్రమ్మ తన ఆధార్ కార్డులో పేరు, అడ్రస్ మార్చుకుని నకిలీ పత్రాలతో బోరెడ్డి వెంకట మదన్‌మోహన్‌రెడ్డి పేరు మీద ముద్దనూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ చేసింది. సావిత్రమ్మ, వెంకట మదన్‌మోహన్‌రెడ్డి మరో నలుగురు కలిసి నేరానికి పూర్తిగా కుట్ర పడి బోరెడ్డి ప్రభావతి భూమిని కాజేయాలని అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి నకిలీ పత్రాలు సమర్పించి రిజిస్టర్ చేసుకున్నారు. భూమి యజమాని ప్రభావతి విషయం తెలుసుకుని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు సబ్ రిజిస్టర్ మోహన్‌బాషా అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేశారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి భూమిని అక్రమంగా రిజిస్టర్ చేసుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సబ్ రిజిస్ట్రార్‌ను ఆదేశించారు. ఆ ప్రకారం సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికారులు ఫిర్యాదు మేరకు సానం సావిత్రమ్మ, బోరెడ్డి మదన్‌మోహన్ రెడ్డి మరో నలుగురిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

నలుగురు పేకాటరాయుళ్లు అరెస్టు

మండలంలోని ఆకుతోటపల్లి గ్రామ సమీపంలో కంపచెట్లలో పేకాట ఆడుతున్న అదే గ్రామానికి చెందిన నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు సిఐ దస్తగిరి తెలిపారు. వారి వద్ద నుండి రూ.4,520 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

తాగునీటి కోసం ఎదురుచూపులు

కొత్త బోరు వేశారు.. విద్యుత్ సరఫరా మరిచారు

ప్రజాశక్తి - చాపాడు

మండల కేంద్రమైన చాపాడులో తాగునీటి కష్టాలు ప్రజలకు తప్పడం లేదు. గ్రామం కుందూ నదికి సమీపంలో ఉన్నప్పటికీ బోర్లకు నీరు సరిగా రావడం లేదు. గ్రామం మొత్తానికి కేవలం ఒక ఓవర్‌హెడ్ జలాశయం మాత్రమే ఉంది. నివాసాలు అధికంగా ఉండడంతో నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గత వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడడంతో ప్రజల వినతి మేరకు నిధులు మంజూరు చేసి కొత్త బోరు ఏర్పాటు చేశారు. బోరు వేసి దానికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కుందూనది తీరాన బోర్లలో నీటిస్థాయి చాలా వరకు తగ్గింది. దీంతో విద్యుత్ మోటర్లు 9 గంటలు సరఫరా ఉన్నంతసేపు నీటి సరఫరా అయినా గ్రామానికి నీరు సరిపోవడంలేదు. చేతి పంపులు, పంట పొలాల వద్ద ఉన్న బోర్లలో నీటిని తెచ్చుకుంటూ ప్రజలు కాలం గడుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పోలీస్‌స్టేషన్ సమీపంలో గత ఏడాది వేసిన బోరుకు సంబంధించి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


తాగునీటి కోసం ఎదురుచూస్తున్న రాజమ్మ, సంపూర్ణమ్మ

తాగునీటి కోసం తిప్పలు

కొంత కాలంగా తాగునీటికి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉపరితల జలాశయం ద్వారా నీటిని విడుదల చేసినప్పటికీ సరిగ్గా అందడం లేదు. గంటల తరబడి కుళాయిలకు వచ్చే కొద్దిపాటి నీరుతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలి.

- రాజమ్మ, చాపాడు

కొత్త బోరు వేసినా ఉపయోగం లేదు

వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు గత ఏడాది కొత్త బోరు వేశారు. అయినా ఉపయోగంలేదు. విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ప్రస్తుతం వేసవిలోనైనా తాగునీటి సమస్య అధికం కాకుండా నీటి సరఫరా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రతిరోజు నీటి కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది.

- సంపూర్ణమ్మ, చాపాడు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీ


వైసిపిలో చేరినవారితో ఎంపీ అవినాష్‌రెడ్డి, నాయకులు

ప్రజాశక్తి - వేంపల్లె

పేద ప్రజల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలోని రాజీవ్‌నగర్ కాలనీ, శ్రీరాం నగర్, కుమ్మర వీధిలో ఉన్న టిడిపికి చెందిన పలువురు పెద్ద సంఖ్యలో వైసిపిలో చేరారు. వీరికి ఎంపీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఇచ్చిన దరఖాస్తులను ఎంపీ స్వీకరించారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం పూర్తి చేశారన్నారు. జగన్ పాలనను మెచ్చుకొని పలువురు టిడిపి నుండి వైసిపిలోకి రావడం ఎంతో శుభపరిణామమన్నారు. ఎన్నికల ముందు ఏమైతే చెప్పామో వాటిని పరిష్కరించామని ఆయన వివరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో 175 స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు విజయఢంకా మోగించడం తథ్యమన్నారు. అభివద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతి, అక్రమాలు జరగకుండా పారదర్శకంగా ప్రతి లబ్దిదారునికి చేరవేస్తూ జగన్ సుపరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పార్టీ నాయ కులు, కార్యకర్తలు 45 రోజులపాటు ప్రజల్లో ఉంటూ పార్టీ అభివృద్ధికి సమష్టి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్, ఎంపిపి లక్ష్మి గాయత్రి, వార్డు మెంబరు ముత్యాల ఆంజనే యులు, బండల షుకూర్, బికారి, ఎంపిటిసిలు గోగుల కొండయ్య, పద్మా రాజ్‌కుమార్, కటిక చంద్రశేఖర్, గౌరిదేవి బలిజ సంఘం అధ్యక్షుడు నం బూరు కుళాయప్ప, వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కుర్రాకుల వెంకటేష్, హజ్ హౌస్ డైరెక్టర్ మునిర్, పలువురు వైసిపి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థి జీవితంలో పదో తరగతి మైలురాయి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

విద్యార్థి జీవితంలో పదవ తరగతి మైలురాయి అని ఎస్ఎస్ఎ పిఒ అంబవరం ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష సామగ్రిని అందజేశారు. ముఖ్యఅతిథులుగా ఎస్ఎస్ఎ పిఒ, ఎంఇఒ చేతుల మీదుగా పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ 10వ తరగతి నుంచే తమ భవిష్యత్ దిశనిర్దేశం జరుగుతుందన్నారు. పరీక్షా సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఎంఇఒ సావిత్రి మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే తమ లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణంలో సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో తనతోపాటు 1996 బ్యాచ్ చదివిన తనతోటి మిత్రుల సహకారంతో గత సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశామన్నారు. తన చిన్ననాటి మిత్రులు డాక్టర్ తేజా నందరెడ్డి, డాక్టర్ శ్రీరంజన్, రియాజ్, స్టాన్లీ వినయ్ సహకారంతో పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాడు గురప్ప, ఉపాధ్యాయుడు నాగరాజు, ఆదరణ సేవా సంస్థ కార్యదర్శి మాధవ, రాంబాబు, కుమార స్వామి, పవన్ పాల్గొన్నారు.


ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్): పరీక్ష సామగ్రి అందజేస్తున్న పిఒ ప్రభాకర్‌రెడ్డి

చాపాడు : మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న 44 మంది ఇంటర్ విద్యార్థినులకు గురువారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పరీక్షల పట్ల ఎలాంటి ఆందోళన అవసరం లేదన్నారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. దాతలసాయంతో పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తిమ్మక్కగారి వెంకటసురేష్, కేతన శ్రీనాథ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అంగవైకల్య నివారణకు రెండు చుక్కలు


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని చిలమకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈనెల 3న జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా చిలమకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 22 పల్స్ పోలియో కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు వైద్యులు సాయి చరిత రెడ్డి తెలిపారు. పోలియో ద్వారా వచ్చే అంగవైకల్యాన్ని నివారించుటకు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకోవాలని ప్రజలకు సూచించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు, పోలియో అంతం.. మన పంతం అంటూ విద్యార్థులు గ్రామంలో నినాదాలు చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి, సూపర్వైజర్ సుభద్ర, ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వేంపల్లె : చిన్నారులకు పోలియో రాకుండా చేపట్టే పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని తాళ్లపల్లె ప్రభుత్వ వైద్యురాలు స్వాతిసాయి కోరారు. గురువారం తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియోపై ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలం వ్యాప్తంగా 5,825 మంది చిన్నారులు ఉన్నట్లు చెప్పారు. నూరు శాతం పోలియో చుక్కలు వేయాలని కోరారు. కార్యక్రమములో వైద్యులు నిజాముద్దీన్, సిహెచ్ఒ వెంకటరత్నం, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం, ఎంపిహెచ్ఇఒ ఫకృద్దీన్, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, అరుణదేవి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : మునిసిపల్ కార్యాలయంలో గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లకు పల్స్ పోలియో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 3న జరగబోయే పల్స్‌పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి అయిదేళ్ల పిల్లల అందరికీ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి, ఎంపిహెచ్ఇఒ సతీష్‌కుమార్ కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్, డాక్టర్ లిఖిత, డాక్టర్ శాంతి కుమార్, డాక్టర్ బాలాజీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీలకు కౌన్సిల్లో అరుదైన గౌరవం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గురువారం వైస్ ఛైర్మెన్ ఖాజా మెహిద్దీన్ అధ్యక్షతన నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి గైర్హాజరు కావడంతో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు మైనార్టీ కౌన్సిలర్లకు కౌన్సిల్ సమావేశంలో అరుదైన గౌరవం లభించింది. ఆ మేరకు మైనార్టీ వర్గానికి చెందిన కౌన్సిలర్లు వడ్ల ఖలీల్, కమాల్ బాషా, జిలాన్, గౌస్ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని టిడిపి నాయకులు ముస్లిం వర్గాలపై దాడులకు దిగుతుంటే వైసిపి నాయకలు మాత్రం ముస్లింల పట్ల ఆదరాభిమానాలు చూపిస్తున్నారన్నారు. కౌన్సిల్‌లో వైస్ చైర్మన్లుగా బంగారు మునిరెడ్డి, ఖాజామెహిద్దీన్ కొనసాగుతున్నారు. కౌన్సిల్ చరిత్రలో ఎన్నడూ జరుగని విధంగా జరగడం సంతోషకరమన్నారు. ముందుగా నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఎక్స్ అఫిషియో సభ్యుని హోదాలో హాజరైన ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారికి వేతనాలు పెంచాలన్నారు. ఈ అంశంతోపాటు ప్రజలకు మేలుచేకూరేలా ఉన్న అన్ని అంశాలను వేగవంతంగా అమలు పరచాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే వారికి లబ్ధి చేకూర్చాలన్నారు.

రెండు నెలలుగా జీతాల్లేవు

ప్రొద్దుటూరు : శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు అందక పలు ఇబ్బందులకు గురవుతున్నారని భద్రతా విభాగంలో విధులు నిర్వహిస్తున్న రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మెస్ విభాగంలో 23మంది భద్రతా విభాగంలో మరో 23 మంది కాంట్రాక్ట్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. స్థానిక అధికారులకు మొరపెట్టుకోగా సియఫ్‌యంఎస్ విభాగంలో జాప్యం జరుగుతున్నట్లు తెలిసిందన్నారు. సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించి అల్పాదాయ వర్గాలకు న్యాయం చేయాలని రాజేష్ వేడుకుంటున్నారు.


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

సచివాలయాలతో గాంధీ కలలు సాకారం

ప్రజాశక్తి - చక్రాయపేట

సచివాలయాలతోనే గ్రామాల్లో గాంధీజీ కలలు సాకారం అవుతాయని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కుమార్ కాల్వ, సురభి-1, సురభి -2, కుప్పం, సచివాలయాలను ఎంపీ, ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ ముఖ్యమంత్రి చేయని పథకాలను మన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేశారని కొనియాడారు. ఆ పథకాలన్నీ చూసే ప్రజలు మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామ ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామోత్సవానికి ఎంపీ సంఘీభావం

మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని శ్రీవెంకటేశ్వర స్వామి, వీరభద్ర స్వామి, దేవస్థాన నుండి మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న గ్రామోత్సవానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి గురువారం అద్దాలమర్రి క్రాస్ వద్ద సంఘీభావం తెలిపారు. దేవస్థాన చైర్మన్ మోపూరి రామాంజనేయరెడ్డి, మాజీ చైర్మన్ చక్రపాణిరెడ్డి, ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాలుగేళ్లుగా మండలంలోని మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లి ఆహ్వాన పత్రికతోపాటు రథంపై గ్రామోత్సవం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో దేవస్థాన మాజీ వైస్ చైర్మన్ ఈశ్వరయ్య, దేవస్థానం కమిటీ సభ్యులు శ్రీరామ్ మూర్తి, సోమల ఈశ్వరయ్య, చిన్న దస్తగిరిరెడ్డ, రామమనోహర్‌రెడ్డి, ఇందుకూరు శ్రీనివాసులు, భజన బృందం పాల్గొన్నారు.

కదిరికి బస్సు సౌకర్యం

ప్రజాశక్తి - చక్రాయపేట

అద్దాలమర్రి క్రాస్ నుంచి కదిరికి వయా కోలేకనం మీదుగా గురువారం నుంచి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో డబుల్ రోడ్ వేసినప్పటికీ ఉదయం ఆఫీస్ వేళల్లో బస్సు సౌకర్యం లేక అన్నిరకాల ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడేవారు. ప్రమాదాలకు నిలయమైన కోలేకనం దగ్గర వెళ్తూ ఎందరో ప్రాణాలు పోగొట్టు కుంటూ ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని ప్రజాదర్బార్‌లో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి వివరిం చారు. తక్షణమే ఎంపీ ఆర్‌టిసి అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయించారు. వేంపల్లి గండి మీదుగా అద్దాలమర్రి దగ్గర ఉదయం 8 గంటలకు బయలుదేరి తలుపుల కదిరికి వెళ్లేలా ఏర్పాటు చేశారు. బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేసిన ఎంపీకి పలువురు కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

విద్యార్థులు మనోవికాసం పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

విద్యార్థులు ఆత్మ విశ్వాసంతోపాటు మనో వికాసాన్ని పెంపొందించుకోవాలని గౌతమి మహిళ ఇంజ నీరింగ్ కళాశాల కరస్పాం డెంట్ సి.బాబమ్మ పేర్కొ న్నారు. గురువారం ప్రొద్దు టూరు మండల పరిధిలోని గౌతమి మహి ళా ఇంజనీ రింగ్ కళాశాలలో గీతం నెక్సస్-2024 కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ఎం.రామసుబ్బమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బాబమ్మ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారు అందులో రాణించేందుకు కృషి చేస్తామన్నారు. కళాశాల పిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం, సమన్వయం వంటి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. సాంస్కృ ఃతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్లు నాగూరు, రవీంద్రారెడ్డి, కళాశాల కో-డైరెక్టర్ శైలూష, డిప్లొమా ప్రిన్సిపల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అధిపతులు మహమ్మద్ జబాక్, బాల సుబ్బన్న, యకూబ్ అలా, విజయమ్మ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు

ఎయిడ్స్‌పై నృత్య రూపాల్లో అవగాహన

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని పూల అంగళ్ల కూడలి వద్ద గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ, చికిత్సపై పాటలు, నాటిక, నృత్య రూపాల్లో అవగాహన కల్పించారు. రాయలసీమ జానపద కళాకారులచే కళాజాత బృందం ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, పిఆర్ఒ బాలనారాయణ, ఉమెన్స్ సెల్ విజయలక్ష్మి, ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, ఎస్‌టిడి కౌన్సిలర్ బాదల్ వలి, సీడీఎస్ మేనేజర్ టోపీవలి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు, సీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతో నడుచుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని నరహరిపురం జిల్లా పరిషత్ హైస్కూల్ లో స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన యూనిట్ ప్రారంభోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా స్కౌట్ జిల్లా సెక్రటరీ ప్రమీల మాట్లాడుతూ నిస్వార్థసేవ, క్రమశిక్షణలో భాగంగా స్కౌట్ అండ్ గైడ్స్ పనిచేస్తుందన్నారు. ప్రధానోపాధ్యాయులు నరసింహ శాస్త్రి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు చాలా ఉత్సాహంగా స్కౌట్ అండ్ గైడ్స్‌లో ప్రవేశం పొందారన్నారు. రిపబ్లిక్ డే పరేడ్‌లో కూడా రాణించి బహుమతి పొందారని తెలిపారు. మరిన్ని పోటీలు, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ రాణించాలని కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి బి ఖాదర్‌బాషా, స్కౌట్ రాష్ట్ర కార్య నిర్వాహక సహాయక కార్యదర్శి ఎం లక్ష్మీకర్ హాజరయ్యారై స్కౌట్ అండ్ గైడ్స్‌లో చేరిన విద్యార్థులకు స్కార్ఫులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గౌరీలత, కుమారి, ప్రశాంతి, మురళీకృష్ణ, విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.